
## బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

సూర్య, వేములవాడ



(వివరాలు 2లో)


# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

బుధవారం 24 జనవరి 2024 | 10పేజీలు


## ఇప్పటికైనా ధరణి స్లాట్

# క్యాన్సలేషన్ అమౌంట్‌లు తిరిగి వస్తాయా..?

- స్లాట్ క్యాన్సలేషన్ అమౌంట్లను రైతులకు తిరిగి ఇవ్వడానికి దృష్టి పెట్టని గత ప్రభుత్వం
- నూతన ప్రభుత్వంపై భారీ ఆశలు పెట్టుకున్న స్లాట్ క్యాన్సలేషన్ బాధితులు
- సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని వేడుకోలు

సూర్య, ఇల్లందకుంట

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ కొరకు ధరణి అనే పోర్టల్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. భూమి రిజిస్ట్రేషన్లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారితనంతో పాటు సురక్షితంగా ప్రజలకు ఇబ్బందులు లేని విధంగా సేవలను అందించడం కోసం ప్రారంభించబడిన ఈ ధరణి పోర్టల్ లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ గత సర్కారు వాటిపై దృష్టి పెట్టకపోయినా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఈ ధరణి వినియోగంలో అనేక గందరగోళాలు ఉన్నాయని గ్రహించి వాటి ప్రక్షాళన పై దృష్టి సారించి కమిటీని (మిగతా 2లో)





## కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్‌ను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌గా పేరు మార్చిన అధికారులు

సూర్య, కరీంనగర్ ప్రతినిధి











## రావి పత్రంపై... శ్రీరాముని ప్రతిమ...

- స్వర్ణకారుని అద్భుత కళ

సూర్య, సిరిసిల్ల టౌన్ 2లో

## మినీ స్టేడియంను సద్వినియోగం చేసుకునేలా

# కార్యచరణ సిద్ధం చేయాలి

- క్రీడా నైపుణ్యాల పెంపుదలకు స్టేడియంను కేంద్ర బిందువుగా చేయాలి
- డి ఎస్ ఏ సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి

సూర్య రాజన్న సిరిసిల్ల

మినీ స్టేడియంకు మరింత మంది ప్రజలు, ముఖ్యంగా యువత అట్రాక్ట్ అయ్యేలా , సద్వినియోగం చేసుకునేలా కార్యచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ , యువజన,క్రీడా అధికారులకు సూచించారు.మంగళవారం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సమావేశం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి లు, సభ్యులు హాజరయ్యారు.మినీ (మిగతా 2లో)



# చి'వరి'కి సాగునీరందేనా...?

- ఎండిన వాగు.. రైతన్న దిగాలు.
- రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేనా..!?
- ఎస్సారెస్పీ నీటి విడుదలకు డిమాండ్





సూర్య, కాల్వ శ్రీరాంపూర్

ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా.. చి'వరి' రైతుల గోస మాత్రం తీరడం లేదు. కాల్వ శ్రీరాంపూర్ మండలం హుస్సేన్ మియా వాగు ఆధారిత రైతుల దశాబ్దాల కల నెరవేరడం లేదు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని హుస్సేన్ మియా వాగుకు రెండు పక్కల గల రైతులు ఖరీఫ్ లో సాగు చేసిన పంటలకు వాగు పైనే ఆధారపడి సాగు చేస్తుంటారు. ప్రతి ఏడాది (మిగతా 2లో)

# మినీ స్టేడియంను యువత ను అట్రాక్ట్ , సద్వినియోగం చేసుకునేలా కార్యచరణ సిద్ధం చేయాలి

(మొదటి పేజి తరువాయి)

స్టేడియం నిర్వహణ , క్రీడాకారుల్లో నైపుణ్యాభివద్ధికి చేపట్టాల్సిన శిక్షణ కార్యక్రమాలు, క్రీడా టోర్నమెంట్ ల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియం నిర్వహణ కు అవసరమైన రెవెన్యూ జనరేషన్ జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మినీ స్టేడియంను ప్రభుత్వ క్రీడా, ఇతర కార్యక్రమాలతో పాటు ప్రైవేట్ పర్సన్స్, ప్రైవేట్ విద్యా సంస్థలు నిర్వహించే క్రీడా టోర్నమెంట్, వెల్ కమ్ , ఫేర్ వెల్ పార్టీలు, సాంస్కృతిక , క్రీడా ఇతర కార్యక్రమాల నిర్వహణ కు వెసులుబాటు కల్పిస్తూ వాటికి వేరు వేరుగా రేట్ లను మున్సిపల్, క్రీడా శాఖ అధికారులు సంయుక్తంగా ఫిక్స్ చేయాలన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆమోదం తర్వాత స్టేడియం ను ఉపయోగించుకునే వారి నుండి రుసుం లు వసూలు చేయాలన్నారు. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులు నిర్వహించే హ్యాండీ క్రాఫ్ట్, పేయింటింగ్, ఫ్రూట్ మేళా, న్యూట్రిషన్ మేళా, మ్యూజిక్ మేళా లను మీని స్టేడియంలో నిర్వహణకు నిర్దేశిత రుసుం తో అనుమతి ఇవ్వాలని చెప్పారు.అలాగే స్టేడియం కు సంబంధించిన మొత్తం 8 షాప్ లను బహిరంగ వేలం వేసి లీజ్ కు ఇవ్వాలన్నారు . బహిరంగ వేలంకు ఎవ్వరూ ముందుకు రాకపోతే కౌన్సిల్ తీర్మానంతో బేస్ ప్రైస్ కు కేటాయించాలని సూచించారు.మినీ స్టేడియంలో ప్రచార ప్రకటనల కోసం స్పేస్ ను గుర్తించి ఆక్షన్ నిర్వహించాల న్నారు. తద్వారా ప్రకటనల ఆదాయం సమకూర్చుకోవాలన్నారు.స్టేడియంలోని వుడెన్ బ్యాడ్మిం టన్ కోర్ట్ లో బ్యాడ్మింటన్ తో పాటు , స్నూకర్ ,ఇతర ఇండోర్ క్రీడలు ఆడెందుకు వచ్చే క్రీడాకారుల నుండి సంవత్సర సబ్స్క్రిప్షన్ వేరు వేరుగా ఈ నెలాఖరులోగా వసూలు చేయాలని చెప్పారు. సాధ్యమైనంత ఎక్కువమంది చందా తీసుకునేలా మున్సిపల్, క్రీడా అధికారులు విస్తృత ప్రచారం నిర్వహిం చాలన్నారు. బ్యాడ్మింటన్ మినహా మిగతా అన్ని ఇండోర్ క్రీడలకు ఒకే కార్డు చందాదారులకు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల సహకా రంతో జిల్లాలోని పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా మెంబెర్ షిప్ తీసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని జిల్లా విద్యాధికారి కి సూచించారు. స్కేటింగ్ కు ఉన్న డిమాండ్ దృష్ట్యా లాన్ టెన్నిస్ కోర్ట్ ను స్కేటింగ్ కు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. మినీ స్టేడియంలో ఆర్చరీ శిక్షణ కు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. స్టేడియం కు సంబంధించి పెండింగ్ విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

**-ఫిబ్రవరి లో వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించాలి**

వచ్చే ఫిబ్రవరిలో "రాజన్న వాలీబాల్ ఛాంపియన్ షిప్ "పేరుతో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి యువజన క్రీడ అధికారులకు సూచించారు. ఈ టోర్నమెంట్ పై విస్తృత ప్రచారం నిర్వహించి ఔత్సాహిక బృందాల నుంచి అప్లికేషన్లు ఇన్వైటచేయాలన్నారు. ఈ టోర్నీ కోసం నమోదు చేసుకునే ఒక్కో టీం నుంచి రూ.1000 చొప్పున ఫీ వసూలు చేయాలని చెప్పారు.

**-స్విమ్మింగ్ పూల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోనేలా చూడాలి**

సిరిసిల్ల నెహ్రూ పార్క్ లోని స్విమ్మింగ్ పూల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోనేలా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. సాధ్యమైనంత ఎక్కువ మంది మెంబెర్ షిప్ తీసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా క్రీడా అధికారి రామ్ దాస్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరు సూర్య ప్రకాష్, రమేష్ కుమార్, లక్ష్మి రాజం, మున్సిపల్ కమిషనర్ అయాజ్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ 'వరి' కి సాగునీరందేనా..!

(మొదటి పేజి తరువాయి)

ఖరీఫ్ లో సాగు చేసిన పంటలకు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ప్రభుత్వాలు, పాలకులు మారినప్పుడల్లా శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక మరిచిపోవడం.. రైతులు ప్రతి ఏడాది ఇబ్బందులు పడడం పరిపాటిగా మారింది. సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోయి కోట్లాది రూపాయల్లో నష్టపోతున్నారు. కనీసం ఈసారైనా హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత రైతులకు సాగునీటి పరిష్కారం చూపుతారేమోనని కొండంత ఆశతో ఉన్నారు.

**హుస్సేన్ మియా వాగే జీవనాధారం..**

జూలపల్లి మండలం పెద్దాపూర్ చెరువు మత్తడి నుంచి పుట్టే హుస్సేన్ మియా వాగు కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో సాగు, తాగునీటికి జీవనాధారం. ఈ వాగు పై కొండంత ఆశతో బూరుగుపల్లి, మంగపేట, పెగడపల్లి, మడిపల్లి, కునారం, గంగారం, కాల్వ శ్రీరాంపూ,ర్ చిన్న రాతుపల్లి, పెద్దరాతుపల్లి, మొట్లపల్లి గ్రామాలకు చెందిన రైతులు దాదాపుగా 2,867 ఎక్టార్లలో వరి పంట సాగు సాగు చేస్తుంటారు.

**రైతులకు ప్రత్యామ్నాయంగా ఎస్సారెస్పీ..**

వాగులో నీరు లేక పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉంది. దీంతో పెట్టుబడి వృధా కానుందని రైతులు వాపోతున్నారు. ఈ పంటలు ఎండిపోతే వాగు పరివాహక ప్రాంతంలో వరి సాగు చేసిన రైతులు దాదాపు రూ. 5 కోట్లకు పైగా నష్టపోయే పరిస్థితి ఉంది. అలాగే 10 గ్రామాల ప్రజలకు తాగునీటికి పశువులకు నీటి ఎద్దడి నెలకొనే ప్రమాదం ఉంది. వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా ఎస్సారెస్పీ కాలువ నీటిని వాగులో విడుదల చేస్తేనే పంటల పరిస్థితి మెరుగవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని ఇక్కడి రైతులు కోరుతున్నారు.

**కాంగ్రెస్ అయినా పరిష్కారం చూపేనా..?**

దశాబ్దాల కాలం నుండి హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత రైతులు సాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన రైతుల ఎదురుచూపులు మారడం లేదు. ఖరీఫ్ వచ్చిందంటే చాలు అన్నదాతలు సాగునీటి కోసం నానా తంటాలు పడుతుంటారు. వరి నార్లు పోసినప్పటి నుండి పంట చేతికందే వరకు రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంటుంది. ఎస్సారె-స్పీ నీటిని నేరుగా హుస్సేన్మియా వాగులో విడుదల చేస్తేనే రైతులకు శాశ్వత సాగునీటి పరిష్కారం దొరుకుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వాలు, పాలకులు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని కనీసం ఈసారైనా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండలానికి జీవనాధారమైన హుస్సేన్ మియా వాగులో ఎస్సారెస్పీ నీటిని ఆరుతడి విధానంలో విడుదలయ్యేలా శాశ్వత పరిష్కారం చూపుతారని మండల రైతులు ఆశిస్తున్నారు.

# చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గతంలో పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవడంతో ఇక నా వల్లకాదనే భావనతో చదువుకు దూరంగా ఉండి పరీక్షలు రాయకుండా ఉన్న విద్యార్థులు,పాస్ అవుతామనే దైర్యంతో మరోసారి ప్రయత్నించి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కోన్నారు.మంగళవారం రెవెన్యూ గార్డెన్స్‌లో 10వ తరగతి పరీక్షలపై ప్రభుత్వ పాఠశాలల ప్రదానోపాద్యాయలు, విద్యార్థులు, వారి తల్లితండ్రులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో పదవ తరగతి పరీక్షలను వ్రాసి ఫెయిల్ అవడంతో మీరు అన్ని కోల్పోయినట్లు కాదని, ఒక సబ్జేక్టులో ఉత్తీర్ణతను సాధించలేక పోయారని అన్నారు. యదార్థంగా జరిగిన సంఘటనతొ హిందిలో తీసిన 12%ఫ్త్ర%ఫెయిల్ సినిమా ను ఆదర్శంగా తీసుకోని పరీక్షల్లో ఉత్తీర్ణతను సాధించడానికి విద్యార్థులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గత విద్యా సంవత్సరాలలో పదవ తరగతి పరీక్షలను వ్రాసి ఫెయిల్ అయిన 151 మంది విద్యార్థులను గుర్తించడం జరిగిందని, వారు చాలా రోజులుగా చదువుకు దూరంగా ఉన్నారని, అలాంటి విద్యార్థులపై టీచర్లు ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు. తరగతిలో ఖచ్చితంగా ర్యాంకు సాధిస్తాడనే విద్యార్థులపై కాదు, అదే తరగతిలో వెనకబడిపోయిన విద్యార్థులపై ఎక్కువ శ్రద్దను టీచర్లు కనబరచాలని, ఒక టీచర్ పిల్లలకు అందించే ప్రోత్సాహం, వారు విజయాన్ని సునాయాసంగా సాధించగలమనే దృడ నమ్మకాన్ని ఇవ్వగలుగుతుందని, డ్రాప్ అవుట్ అయి కొద్ది రోజులుగా దూరంగా ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించడం, ప్రస్తుత విద్యాసంవత్సంలోని విద్యార్థులతో పాటుగా వారికి కూడా పాఠాలను చెప్పడం వంటివి చేసి చీకట్లో నుండి వారిని వెలుగులోకి తీసుకురావాలని కోరారు. అవసరమైతే వారి కొరకు జిల్లా పరిపా లన నుండి నిధులు కూడా మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. అదే విధంగా తల్లితండ్రులు కూడా పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తరువాత చదువుకునేలా వారిని పోత్సహించాలని, విజయం సాధించాలనే నిబద్ధతతో, వ్యూహంతో ముందుకు సాగేలా చూడాలని అన్నారు. ఒక్క సబ్జెక్టులో ఫెయిల్ అయినంత మాత్రానా అంత అయిపోయిందని ఎవరు బావించకూడదని, మరోసారి ప్రయత్నించి అంతకన్న మంచిస్థానాన్ని సాధిస్తామనే నమ్మకంతొ ముందుకు సాగాలని పిల్లలను పోత్సహించారు.ఈ కార్యక్రమంలో జిల్లావిద్యాధికారి జనార్దన్ రావు, సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, డిఈఓ కార్యాలయ సూపరిడెంట్ స్వామి, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రదోనోపాద్యాయలు, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గోన్నారు.

# బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**

వేములవాడ బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచి అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో భారు లు తీరారు. పోచమ్మకు ప్రీతిపాత్రమైన ప్రసాదాలను నైవేద్యంగా వండుకొని బోనాలు సమర్పించుకున్నారు. భక్తుల సందడితో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.

# ఇప్పటికైనా ధరణి స్లాట్ క్యాన్సలేషన్ అమౌంట్ లు తిరిగి వస్తాయా?

(మొదటి పేజి తరువాయి)

వేసింది. అయితే ఈ కమిటీ అయినా స్లాట్ క్యాన్సలేషన్ అమౌంట్ లను తిరిగి రైతులకు ఇప్పించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. భూమి రిజిస్ట్రేషన్ పేరున రైతుల దగ్గర నుండి వేలు, లక్షలలో వసూలు చేస్తూ అనివార్య కారణాల వలన రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకున్న రైతుల అమౌంట్లు తిరిగి రాకపోవడం దానికి బాధ్యులం మేము కాదంటూ ధరణి అధికారులు చెప్పడం, కలెక్టర్లు వాటిపై దృష్టి సారించకపోవడం గత సర్కారు పాలనలో జరిగింది. అయితే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ధరణి సమస్యలపై అందులోని లోపాలపై దృష్టి పెట్టడం వలన ధరణి స్లాట్ క్యాన్సిలేషన్ చేసుకున్న రైతులు ఇప్పటికైనా తమ డబ్బులు తిరిగి వస్తాయి అనే నమ్మకంతో వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. అంతేకాకుండా ఎవరైనా స్లాట్ క్యాన్సలేషన్ చేసుకుంటే క్యాన్సలేషన్ అమౌంట్లను 48 గంటల్లో తిరిగి వచ్చేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డికి మొరపెట్టుకుంటున్నారు. గత సర్కారుకు ధరణి రిజిస్ట్రేషన్ ల ద్వారా అమౌంట్ లను తీసుకోవడమే గాని స్లాట్ క్యాన్సిలేషన్ చేసుకున్న వారికి తిరిగి డబ్బులు చెల్లించాలనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా పోయిందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. భూమి రిజిస్ట్రేషన్ కొరకు అప్పులు చేసి స్లాట్ బుకింగ్ చేసుకుంటే అనివార్య కారణాల వలన ఆ స్లాట్ ను సదరు రైతు క్యాన్సలేషన్ చేసుకుంటే ఆ డబ్బులు తిరిగిరాక తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక రైతులు పడుతున్న వేదనను రేవంత్ రెడ్డి సర్కార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన కమిటీ అర్థం చేసుకొని స్లాట్ క్యాన్సలేషన్ అమౌంట్లను తిరిగి వచ్చేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

# రావి పత్రంపై... శ్రీరాముని ప్రతిమ...

## - స్వర్ణకారుది అద్భుత కళ

**సూర్య సిరిసిల్ల టౌన్**

బంగారంతో సూక్ష్మ వస్తువులు తయారు చేసే స్వర్ణకారుడి చేతిలో కౌసల్య కుమారుడు శ్రీరామచంద్రమూర్తి రూపుదిద్దుకున్నారు. రావి ఆకుపై శ్రీరామచంద్రుడి చిత్రం వేసి అందరి మన్ననలను అందుకుంటున్నాడు సుంకోజు రమేష్ చారి.అయోధ్య రామాలయం కోట్లాది మంది భక్తుల స్వప్నం సహకారం కాగా తనదైన శైలిలో రామభక్తిని చాటుకున్నాడు.సిరిసిల్లకు చెందిన సుంకోజు రమేష్ చారి.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శివనగర్ కు చెందిన సుంకోజు రమేష్ చారి వృత్తి రీత్యా స్వర్ణకారుడు.బంగారంతో సూక్ష్మ వస్తువులను తయారు చేసే రమేష్ తన రామ భక్తిని చాటేందుకు రావి ఆకుపై శ్రీరామచంద్రమూర్తి ప్రతిమను కళ్లకు కట్టినట్లు అద్దాడు.తన కుంచెతో వేసిన ఆ చిత్రం అచ్చు శ్రీరామచంద్రమూర్తి లాగే ప్రతిబింబించింది. రమేష్ చారి ఇప్పటికే రావి పత్రాలపై ప్రధాని నరేంద్ర మోడీ,సినీ నటుడు సోనిసూద్,మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు చిత్రాలను వేశాడు.నిత్యం తను చేసే స్వర్ణ వృత్తిలో ఏ ఒక్క క్షణం ఖాళీగా ఉన్న తాను ఇలాంటి చిత్రాలు వేస్తా నని రమేష్ చారి అన్నారు.పలువురి రాజకీయ నాయకుల చిత్రాలు వేయడం తన హాబీ అని అన్నారు.భవ్యమైన రామ మందిరం నిర్మాణంలో బాలరాముని విగ్రహా ప్రతిష్ట జరగడం అదే సమ యంలో రమేష్ చారి రావి ఆకుపై శ్రీరామ చంద్ర మూర్తి చిత్రాన్ని గీయడం అందరిని అబ్బుర పరు స్తుంది.

# బంగారు పతకాలు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులు

**సూర్య,కరీంనగర్ రూరల్**



ఇటీవల ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ యన్.ఓ.యఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా?వి. నరేందర్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా మంగళవారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పథకాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ నరేందర్ రెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పి.గౌరి, 3వ తరగతి, సి. హెచ్.ప్రగ్జ సాయి, కె. కీర్తన, యన్. వైశ్వంత్ చక్రి, 4వ తరగతి, లిఖిత్ మానిక్యరావ్, కె. సుచిత్ రెడ్డి, 5వ తరగతి, ఇ. లిఖిత్ కుమాల్, . ఇ. సుహాన్, పి. గోమిక, 6వ తరగతిలు తదితర విద్యార్థులు గోల్డెమెడల్స్ ఆఫ్ ఎక్సెన్స్, ప్రశంసా పత్రాలను గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదుచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశంలో బిజెపిని తిరస్కరిద్దాం విద్యను కాపాడుకుందాం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారపు వెంకటేష్, మచ్చ రమేష్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జాతీయ విద్యా విధానం-2020 రద్దు చేయాలని ఇది లోపాలపుట్టని, దేశం నుండి బిజెపిని తిరస్కరిద్దాం దేశాన్ని కాపాడుకుందామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. %సాకాఖీ% కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ బస్ స్టాండ్ వద్ద నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని,రిజెక్ట్ బీజేపీ , రిజెక్ట్ %చీజా%, సేవ్ ఇండియా, సేవ్ ఎడ్యుకేషన్ అనే డిమాండ్ల తో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాల సేకరణకు విద్యార్థులు,ప్రజల వద్ద నుండి భారీ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 తీసుకొచ్చారని ప్రొఫెసర్ కాసీం



విమర్శించారు. విద్యా కార్పొరేటీకరణ, కాషాయికరణ చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని ఆయన అన్నారు. దేశంలో జాతీయ విద్యా విధానం వల్ల దాదాపు 90% విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేస్తూ, రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా వుందని కాసీం ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం దేశంలోనే సుసంపన్నమైన, వైవిధ్య భరితమైన భిన్నత్వంలో ఏకత్వానికి బదులు విద్యాకాషాయికరణ హిందుత్వ ఆధారిత రాజ్యాన్ని, సమాజాన్ని స్థాపించడానికి బాటలు వేస్తుంద న్నారు. ఈ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యా లయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతి స్తారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసాయని ఆరోపించారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థులు సమరశీల ఉద్యమాలు చేయాలని వెంకటేష్, రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కేశబోయిన రాము, మామిడిపల్లి హేమంత, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నునవాత్ శ్రీనివాస్ నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, సాయి, చిన్న, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ మాట్లాడారు. జయంతి కానీ వర్ధంతి లేని మహావీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. సాయుధ పోరాటమే ధ్యేయమని, స్వాతంత్ర భారతవని మన స్వప్నమని బలంగా విశ్వసించి, అందుకు ప్రతి భారతీయుడు సైనికులుగా మారాలని, నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తానంటూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన భారతదేశ కీర్తి



కిరీటం మరణం లేని అమరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. భారత్కు ఆయుధాలతో పోరాటం తెలుసని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు, స్వతంత్ర పోరాటం అహింస మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ బ్రిటిషర్లపై పోరాడుతామని పిలుపునిచ్చిన మహావీరుడు నేతాజీ అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారని, ఆయన దేశం మోసం చేసిన సేవలు మరువలేని వన్నారు. అందుకే కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం ప్రతి ఏడాది బోస్ జయంతిని పరాక్రమ్ దివస్ గా జరపాలని నిర్ణయం తీసుకుందని, ప్రతి ఏటా ఆ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలవని శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్,నాగసముద్రం ప్రవీణ్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్,గాండ్ల శ్రీనివాస్, వాసు,సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ సి ఐ గోదాములను సందర్శించిన జెసి

**సూర్య జమ్మికుంట**



కస్టమ్ మిల్లింగ్ బియ్యం త్వరగా పెట్టాలని కరీంనగర్ జేసి లక్ష్మి కిరణ్ అన్నారు జమ్మికుంట పట్టణంలోని ఎఫ్ సిఐ గోదాములను పరిశీలించారు. మిల్లర్ల నుండి వచ్చే బియ్యంకు గోదాముల్లో సరిపడ స్థలం ఉందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వరకు గడువు పెట్టిందని, సిఎం ఆర్ పెండింగ్ ఉన్న మిల్లర్లు గడువులోగా ఎఫ్ సిఐకి అందజేయాలని సూచించారు. ఎవరైన వివిధ కారణాలతో లేవి బియ్యం పెట్టని ఎడల చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆమె వెంట ఎమ్మార్వో రజనిరెడ్డి,సివిల్ సప్లై డీ ఎం రజనీకాంత్, డి ఎస్ ఓ సురేష్ రెడ్డి,రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింగా రావు, ఎఫ్ సి ఐ మేనేజర్ బిక్షా నాయక్, ఆర్ ఐ లు తిరుపతి, సంతోష్ కుమార్ వున్నారు.

## మున్సిపాలిటీలో పురోగతి లో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో నడుస్తున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అ ది కా ర ు ల న ు ఆదేశించారు. మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ అధ్యక్షుతన మంగళవారం జరగగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు.పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్, టౌన్ ప్లానింగ్ విభాగంలో పూర్తి స్థాయి సిబ్బంది లేకపోవడంతో అడిషనల్ కలెక్టర్ తో మాట్లాడి పరిష్కారం చూపాలని సభ్యులు విన్నవించారు.మిషన్ భగీరథ పనులు, డబుల్ బెడురూమ్ ఇండ్ల పై వివరాలు తెలుసుకొని త్వరగా పనులు పూర్తి చేయించాలని తహసీల్దార్ కు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి, వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి,మేనేజర్ ప్రశాంత్ కుమార్ ,కౌన్సిలర్స్ కొట్టె అశోక్, పెరుమాళ్ళ మానస గంగయ్యగౌడ్, చేపూరి హేమా సత్యం,కొత్తూరు మహేష్, కొత్తూరు నరేష్,దండే జమున కృష్ణ, నలుమాచు జ్యోతి రామకృష్ణ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

**- ప్రకృతి వ్యవసాయంతో పోషక విలువలు కలిగిన పంటలు**

**- జాతీయ ఉత్తమ రైతు మల్లికార్జున్ రెడ్డి**

**సూర్య,చొప్పదండి**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని జాతీయస్థాయి ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మల్లికార్జున్ రెడ్డి అన్నారు.ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో



పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు వ్యవసాయం అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఉద్యోగ రంగంలో స్థిరపడాలని వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రసాయనిక ఎరువుల బదులు సేంద్రియ ఎరువులను వాడితే పంటల దిగుబడి రావడంతో పాటు పోషక విలువలు కలిగిన పంటలు వస్తాయని అన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలను చేసుకున్న తర్వాతనే పంటలను వేయాలని సూచించారు.వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేవారు తగ్గుతున్నారని అన్నారు. చిరుధాన్యాలను పండించాలని చిరుధాన్యాలతో జావ చేసి విద్యార్థులకు అందిస్తే మంచి పోషక విలువలు ఉంటాయని అన్నారు.తాను సాఫ్ట్వేర్ రంగంలో 2003 నుండి 2014 వరకు సేవలను అందించానని ఆ తర్వాత ప్రకృతి వ్యవసాయం చేయాలని సంకల్పంతో 2014 నుండి వ్యవసాయం చేస్తున్నా అన్నారు. ఈ నేపథ్యంలో తాను చేసిన వ్యవసాయ పద్ధతులకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపునిచ్చి జాతీయస్థాయి ఉత్తమ రైతుగా ఎంపిక చేసిందని అన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ రంగంలో 20 అవార్డులను అందుకున్నానని విద్యార్థులకు సూచించారు. ఇక్కడ గురుకుల కళాశాలలో నేర్చుకున్న వ్యవసాయ విషయాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పరిచయం చేసుకుంటే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి. వైస్ ప్రిన్సిపాల్ అలివేలు, ఉపాధ్యాయ బృందం పేరెంట్స్ కమిటీ చైర్మన్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్ కోశాధికారి బి శంకర్,నాయకులు అజయ్ కుమార్,శంకర్ రెడ్డి,సదానందం తదితరులు పాల్గొన్నారు.

# గోరక్ పూర్ టు యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్ వయా జమ్మికుంట

**- బండి సంజయ్ విజప్తికి స్పందించిన రైల్వే శాఖ**

**- ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గోరక్ పూర్ నుండి యశ్వంత్ పూర్ వెళ్లే (12591/ 12592) ఎక్స్ ప్రెస్ రైలు ఇకపై జమ్మికుంటలో ఆగనుంది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఇటీవల రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వ్యాపార కేంద్రమైన జమ్మికుంటకు నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని అయితే పలు రైళ్లు ఇటువైపుగా వెళుతున్నప్పటికీ హాల్ట్ లేకపోవడంతో ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. అందులో భాగంగా నవజీవన్ ఎక్స్ ప్రెస్, రాయపూర్ ఎక్స్ ప్రెస్, యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్, దక్షిణ ఎక్స్ ప్రెస్, దానాపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను జమ్మికుంటలో ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ఆయా రైళ్లను జమ్మికుంటలో నిలిపేసే(స్టాపేజ్) అంశంపై చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో తాజాగా గోరక్ పూర్-యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్ ను జమ్మికుంటలో (స్టాపేజ్) నిలపాలని రైల్వే శాఖ జాయింట్ డైరెక్టర్ వివేక్ కుమార్ సిన్హా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతోపాటు సికింద్రాబాద్ నుండి గుంటూరు వెళ్లే రైలును నెక్కొండ లో ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తక్షణమే ఆయా ప్రాంతాల్లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బండి సంజయ్ విజప్తి మేరకు మిగిలిన రైళ్లను జమ్మికుంటలో నిలిపేవేసే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకో వలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## బహిరంగ ప్రకటన

**తేదీ 19-1-2024**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు తొగరి లక్ష్మీపతి, S/o. భూమయ్య గ్రామము దమ్మన్నపేట, మేడిపల్లి మండలం గారికి సంబంధించినటువంటి ఒరిజినల్ రిజిస్టర్ దాన పత్రము డాక్యుమెంట్ నంబరు, 3434/2009, తేదీ 17-12-2009 సబ్ రిజిస్ట్రార్ కోరుట్లకు సంబంధించినది. నా క్లయింటు తన గ్రామము దమ్మన్నపేట నుండి మేడిపల్లికి బైకుపై వెళ్ళు చుండగా తేదీ 2-1-2024 రోజున తెలియకుండా బైకు పైనుండి జారీ ఎక్కడ పడిపోయినదో తెలియలేదు. అట్టి విషయము ఎస్ఐ మేడిపల్లి గారికి తెలుపగా, వారు కూడా పై డాక్యుమెంటు గురించి ప్రయత్నించినను దొరకనందున ఎస్సై మేడిపల్లి గారు 11-1-2024న సర్టిఫికెట్టు జారీ చేసినారు. కావున పై ఒరిజినల్ దాన పత్రం ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌లో అప్పగించగలరు. లేదా అట్టి డాక్యుమెంట్ పై ఎవరికైనా హక్కులు ఉన్నచో కూడా ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు.

**ఇట్లు**

**కోడం సురేష్, న్యాయవాది.**

**సురభి సుక్రుతి అపార్ట్మెంట్స్ బైపాస్ రోడ్, సిరిసిల్ల**

**సెల్: 9440405583**

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు

**సూర్య- కోరుట్ల**

పట్టణంలోని నంది చౌరస్తా వద్ద మంగళవారం ఏబీవీపీ నగర కార్యదర్శి మాధవి సునీల్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సునీల్ మాట్లాడుతూ భారతదేశ అత్యంత ప్రియమైన స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్, తన ఉత్తేజకరమైన, ప్రేరణాత్మక ప్రసంగాలకు ప్రసిద్ధి చెందా రణి 1944లో తన ఇండియన్ నేషనల్ ఆర్మీ సభ్యులను ఉద్దేశించి బర్మాలో ఆయన చేసిన ప్రసంగం, 'నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛను ఇస్తున్నాను' అనే ప్రసంగం దేశ



ప్రజలకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది అని అన్నారు . స్వాతంత్ర్యం ఒకరు ఇచ్చే బిక్ష కాదు, అది యుద్ధం చేసి సాధించుకోవాల్సిన హక్కు అని ఎలుగెత్తి చాటిన నాయకుడు నేతాజీ అన్నారు .భారతీయుల సైన్యం ఆజాద్ హిందూ ఫౌజ్ ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి, శిక్షణ ఇచ్చి, "జై హింద్" అనే ఉత్తేజపూరితమైన నినాదాన్ని, మొట్టమొదటి స్వాతంత్ర్య భారత ప్రభుత్వాన్ని అండమాన్ లో ఏర్పాటుచేసిన ఘనత నేతాజీదే న నీ కొనియాడారు. యావత్ భారతావనిలో బ్రిటిష్ వారు నిరంతరం భయపడినేతాజీ గురించేగూడచర్యం చేసింది ఆయన మీదే దొంగకేసులు వేసి, మోసపూరితంగా ఆయనను నిర్భంధించి, జైలుపాలు చేసి ఆయనకు చెడ్డ పేరు తేవాలని ఆనాటి బ్రిటిష్ వారుస్వాతంత్ర భారతంలో పాలకులు ఎంతగా ప్రయత్నించినాభూమిని చీల్చుకు వచ్చే వెదురు మొక్కలాగా పెద్ద వృక్షమై ఎందరో దేశభక్తులకు ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మాసం వినయ్ , విగ్నేష్ , గుడ్ల సూరజ్ ,లక్కీ, రఘువీర్ ,శివ , మాడవెని పవన్ , సాయి, శ్రీరామ్ , దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## జిట్స్ సేవా పురస్కార అవార్డులు

**సూర్య మేడిపల్లి/బీమారం**



జిట్స్ సేవా సంస్థ 2024వ వార్షికోత్సవం పురస్కరించుకొని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, యువజన సంఘాల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిట్స్ స్వచంద సేవ సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్ మంగళవారం రోజు విలేఖర్ల సమావేశంలో తెలిపాడు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో భాగంగా రక్త దానం, హరిత హారం,సామాజిక సేవలు,క్రీడలు,కలాకరులైతే నాటకరంగం, జర్నలిజం,వివిధ శాఖల నుంచి సేవలందించిన అధికారులు, ఇతర రంగాలలో సేవలందించిన వారు దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపాడు. దరఖాస్తు తో పాటు మీ సేవ సంస్థ రిజిస్ట్రేషన్ కాపీ,మీరు చేసిన సేవా కార్యక్రమాల వివరాలు తెలుపుతూ దరఖాస్తు పంపవలసిన చివరి తేదీ ఫిబ్రవరి 8వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీమారం గ్రామ సర్పంచ్ చెక్కపెల్లి అరుణ,చెక్కపెల్లి రఘు, చేక్కపెల్లి సంజీవ్, మధుకర్ రావు, రాజు, సాయికృష్ణ, గణేష్ లు పాల్గొన్నారు.

## నరసింహుని సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పూజలు

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి వాణి మోహన్ ఐఏఎస్ మంగళవారం దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ముందుగా శ్రీ యోగానంద నరసింహ స్వామి, ఉగ్ర నరసింహ స్వామి, వెంకటేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయంలను వారు దర్శించుకున్నారు. దేవస్థానంలో ప్రతినిత్యం జరిగే శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణంలొ వారు పాల్గొన్నారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం తో సత్కరించి, ప్రసాదం, స్వామి వారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, రమణయ్య, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు..

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల సమితి మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ ఆర్మీ ని స్థాపించి బ్రిటిష్ వారిని ఎదురించిన దీరుడు అని, మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అని భారతీయుల గుండెల్లో స్ఫూరి నింపి స్వాతంత్ర్య ఆకాంక్షను రగిల్చిన భారత మాత ముద్దు బిడ్డ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు మగ్గిడి నంద కిషోర్, కాంగ్రెస్ నాయకులు నల్లూరి సాగర్,పిట్టల వెంకటేష్,కస్తూరి భూమేశ్వర్,గూడ లింగరెడ్డి,హరీష్, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**



ఉత్తర ప్రదేశ్ రాష్ట్రము లోని రామ జన్మభూమి అయినా అయోధ్య పట్టణంలో శ్రీ బాల రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని గాంధీ రోడ్ త్రిశూల్ యూత్, మిత్రమండలి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం పురోహితులు బీరునంది లక్ష్మీనరసింహ చారి వైదిక నిర్వహణలో సోమవారం రాత్రి సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు చారి మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం గురించి భక్తులకు వివరించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అల్పాహారాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ యువకులు వంశీ,విగ్నేష్ శివ జీవన్, చక్ర హర్ష, ధర్నీష్, ముఖేష్ పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు


**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం నేతాజీ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం మధు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ ,కౌన్సిలర్స్ ఎంబేరి నాగభూషణం, గంధం గంగాధర్ , జిందం లక్ష్మీనారాయణ ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు పుప్పాల ప్రభాకర్ ,గుడ్ల మనోహర్ ,రాంబోల్ సత్యపాల్, శ్రీరాముల అమరేందర్, నేతాజీ క్లబ్ సభ్యులు బొల్లాజీ నగేష్ ,బొమ్మ రాజేశం, భీమనాతి శ్రీధర్, సాయి కృష్ణ, నల్గొండ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిస్డ్ కాల్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



నిజామబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా బిజెపి అధ్య క్షులు మోరపెల్లి సత్యనారా యణ సూచనల మేరకు ఇంటర్, డిగ్రీ కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు మొదటి ఓటర్స్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి లేదా 7820078200 నెంబర్కు మిస్డ్ కాల్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని నరేంద్ర మోడీ మద్దతుగా మద్దతు తెలుపాలని బీజేవైఎం కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయి చందు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి సాయికుమార్, కొక్కుల మనోజ్,జిల్లా ఉదయ్, అల్లె లవకుమార్, పాతర్ల మణిదీప్, కంటం రమణ, మణిదీప్, అల్వాల వంశీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రుల పర్యటన


**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో బుధవారం రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అటవీ శాఖ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పర్యటించనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు స్థానిక అన్నపూర్ణ థియేటర్ చౌరస్తా నుండి వారికి స్వాగతం పలుకుతూ పొన్నాల గార్డెన్ లో మధ్యాహ్నం 2.00 గంటలకు ఇరువురు మంత్రులకు శాసన మండలి సభ్యులు టి.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజక వర్గం పక్షాన సన్మానం చేస్తారు.




## కొండాపూర్ లో వికసిత్ భారత్ అవగాహన సదస్సు

**సూర్య మేడిపల్లి**



బిమండలంలోని కొండాపూర్ గ్రామంలో సంగమేశ్వర స్వామి గుడి వద్ద మంగళ వారం రోజు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాష్, ఎంపిడిఓ వెంకటేష్ జాదవ్,ఎంపీ ఓ శ్రీనివాస్,గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎస్ కే ముభిన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్,ఉప సర్పంచ్ విజయ, వార్డు మెంబర్లు మల్లేష్ గౌడ్, గణేష్, జ్యోతి, సుమలత, రాజేశం, కమలాకర్, లత, లావణ్య, సుశీల, లింగారెడ్డి, మండల అన్ని శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్స్, హెల్త్ ఏ ఎన్ ఎం సత్యవతి, ఆశా వర్కర్లు, వి ఓ ఏ లు మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ పై విద్యార్థులకు పై అవగాహన..

**సూర్య ఇబ్రహీంపట్నం**



జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మెట్పల్లి డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం గ్రామంలోని మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు షీ టీమ్స్, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ బయట కానీ ఆకతాయిలు ఆందోళనకు గురిచేసిన వేధించిన ఇబ్బందికరంగా ప్రవర్తించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100,లేదా 8712670783కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళను వేధింపులకు గురి చేస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని డిఎస్పి రవీందర్ హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ పై కూడా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత చదువులకు పై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్ ,ఏఎస్ఐ రాములు, సత్యనారాయణ, జగిత్యాల షీ టీం ఇన్చార్జ్ వలీబేగ్ పాల్గొన్నారు

## కొండాపూర్ లో గ్రామ సభ

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం రోజు గ్రామపంచాయతీ డెవలప్ మెంట్ 2024బి25సంవత్సరానికి గాను అభివృద్ధి పనుల గురించి తీర్మానం చేపట్టేందుకు గ్రామ సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాష్ అధ్యక్షతన గ్రామసభ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎస్ కే ముబిన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్,ఉప సర్పంచ్ విజయ, వార్డు మెంబర్లు మల్లేష్ గౌడ్, గణేష్, జ్యోతి, సుమలత, రాజేశం, కమలాకర్, లత, లావణ్య, సుశీల, లింగారెడ్డి, మండల అన్ని శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్స్,హెల్త్ సిబ్బంది సత్యవతి, ఆశా వర్కర్లు, వి ఓ ఏ లు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ లెక్చరర్ ను సన్మానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



ప్రభుత్వ విశ్రాంత ఉపన్యాసకులు జైశెట్టి రమణయ్య పుట్టినరోజు వేడుకలను ఆయన శిష్యులు జగిత్యాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్ లోని జైశెట్టి రమణయ్య నివాసంలో బర్త్ డే సందర్భంగా కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆయనను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ వెంట జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను రాజేందర్ , జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ లు ఉన్నారు.

# ధరణి కమిటీ పేరుతో కాలయాపన తగదు.

**- ఊరూరా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి.- భూసమస్యలు విస్మరిస్తే పోరాటం- హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ**

.సూర్య పెద్దపల్లి

గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ మార్పుల కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ధరణి కమిటీని నియమించడాన్ని స్వాగతిస్తున్నట్లు, కమిటీ పేరుతో కాలయాపన చేయడం మాత్రం తగదని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ అన్నారు. పెద్దపల్లిలో సాదిక్ ఫౌండేషన్ - వాయిస్ ఆఫ్ తెలంగాణ, పద్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాసరి ఉష అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన భూ సమస్యలపై సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధరణి కమిటీ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి భూసమస్యలను తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ఊరూరా రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఎక్కడికక్కడే భూ సంబంధిత సమస్యలు పరిష్కరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 7 లక్షల సాదా




బైనామా క్రమబద్ధీకరణ దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు ద్వారా రెవెన్యూ చట్ట సవరణ చేసి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సాదా బైనామా దరఖాస్తులకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు అవసరం లేదని, వెంటనే భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. భూ సమస్యలను విస్మరిస్తే తెలంగాణలో మరో భూపోరాటం తప్పదని హెచ్చరించారు. గ్రామాల్లో భూముల కొలతలు చేసి సర్వే ద్వారా పట్టాలు పంపిణీ చేయాలని వేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ సమస్యలపై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సత్వర న్యాయం చేసేలా తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. సదస్సులో పాల్గొన్న బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరుగుతున్న పోరాటాలను ప్రభుత్వాలు గుర్తించి సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ రాష్ట్ర అధ్యక్షురాలు సిరవేన స్వప్న, సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రావు, న్యాయవాది డివిఎస్ మూర్తి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ గాండ్ల మల్లేశం, భూ పోరాట సమితి నాయకులు గూళ్ళ రాజు, బీఎస్పీ నాయకులు బొంకూరి దుర్గయ్య, రామిళ్ళ శారద, సాబీర్ ఖాన్, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.




## అప్పు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు మహిళ ఆత్మహత్య

సూర్య-గోదావరిఖని:



పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన జంగా మణెమ్మ (39) మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక వన్ టౌన్ ఎస్ఐ ఆర్.స్వామి తెలిపారు. వివరాల్లోకి వెళితే మణెమ్మ తన చిన్న కూతురు వివాహ సమయంలో కొమురయ్య అనే వ్యక్తి నుంచి రూ.10 లక్షలు అప్పుగా తీసుకుంది. అప్పు కు సంబంధించిన వడ్డీ డబ్బులు ప్రతినెల చెల్లిస్తున్న సమయంలో, అసలు డబ్బులు తనకు కావాలంటూ సోమవారం కొమురయ్య, అతని కుటుంబ సభ్యులు మణెమ్మ ఇంటికి వచ్చి అడుగగా కొద్ది రోజుల్లో ఇస్తానని చెప్పినట్లు ఎస్సై తెలిపారు. అయితే ఈ సమయంలో కొద్దిపాటి గొడవ జరగడంతో అట్టి గొడవను మనసులో పెట్టుకొని ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా వెంటనే చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## టెంట్ హౌస్ క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్య, సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద గల తాజ్ అండ్ ఫ్రెండ్స్ టెంట్ హౌస్ క్యాలెండర్ ను పలువురు మంగళవారం ఆవిష్కరించారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు కు చెందిన తాజ్ అండ్ ఫ్రెండ్స్ టెంట్ హౌస్ యజమానులు జబ్బార్ ఖాన్ మరియు కామెర శంకర్ ఆధ్వర్యంలో 2024 సంవత్సరం క్యాలెండర్ ను ముద్రించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో కమాన్ పూర్ ఎస్సై భేతి రాములు, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, కమాన్ పూర్ సర్పంచ్ నీలం సరితశ్రీనివాస్, గుండారం సర్పంచ్ ఆకుల ఓదెలు చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం టెంట్ హౌస్ యజమానులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బోయిని బాలకృష్ణ, బుద్ధుల రవి, కొంతం శ్రీనివాస్, మడ్డి రాజబాబు, తొగరి సతీష్, గరిగంటి సదయ్య, ఆకుల శంకర్, స్వామి, కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

సూర్య-పెద్దపల్లి రూరల్

మండలం లోని పెద్ద బొంకూర్ గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ జగన్, సీపెల్లి శ్రీనివాస్ చారి, మడుపు కృష్ణమాచారి, బొంగానీ వెంకటేష్, బోయిని రాజు, అబ్బోజు సత్యనారాయణ,తోటపల్లి రాకేష్ , మామిడి కనకయ్య,కల్లెపెల్లి అరవింద్, కొత్తూరి శ్రీనివాస్, కలవేన నర్సయ్య, కల్వల బొందయ్య, బొడ్డుపెల్లి రాయమల్లు, మిట్టపల్లి సాంబయ్య, రాజు,శ్రీనివాస్,స్వామి పాల్గొన్నారు.





## ఎస్సీ కాలనీ పాఠశాల పిల్లలకు చేతిరాతపై పోటీలు.

సూర్య కాల్వ శ్రీరాంపూర్

జాతీయ చేతిరాత దినోత్సవాన్ని పురస్కరించుకొని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పిల్లలకు చేతిరాతపై పోటీలు నిర్వహించారు. 3, 4, 5వ తరగతి చదువుతున్న బాల బాలికలకు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పోటీలు నిర్వహించి, ప్రతి తరగతి నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారిని ఎంపిక చేశారు. వచ్చే గణతంత్ర దినోత్సవం రోజున చేతిరాత పోటీలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో చేతిరాత నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రత్యేక శిక్షణనిస్తున్నామన్నారు. గత ఎనిమిదేళ్లుగా వేసవి సెలవుల్లో కూడా పాఠశాలలో చదివే పిల్లలకు యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, చేతిరాతపై రోజుకు రెండు గంటలు ఉచితంగా ప్రత్యేక శిక్షణనిస్తున్నామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు కష్టించి సంపాదించిన వేలాది రూపాయలను వృధా చేసుకోకుండా, తమ పిల్లల్ని ఉచిత నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినులు ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, చెన్నూరి భారతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్సనల్ అధికారులతో జీఎం పర్సనల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

సూర్య. సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థలో పదవీ విరమణ పొందిన ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు 11 వేజ్ బోర్డులో నిర్ణయించిన విధంగా వారికి రావలసిన వేతనాలను అందజేయడానికి తగిన చర్యలను చేపట్టాలని అన్ని ఏరియాలో పర్సనల్ విభాగం అధికారులకు జిఎం పర్సనల్ (ఐ .ఆర్ %డ% పీ.ఎం) బి. హనుమంతరావు సూచించారు. మంగళవారం ఆయన అన్ని ఏరియాల పర్సనల్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం బి.హనుమంతరావు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఎన్. సి. డబ్ల్యూ. ఏ ఉద్యోగులకు రావలసిన వేతనాలను అందచేయడానికి తగిన చర్యలు చేపట్టాలని అందుకు సంబంధించిన అర్హత, నిబంధనలు సరి చూసుకోవాలని, ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తగిన ప్రణాళికను రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, సీనియర్ పి.ఓ పి. రాజేశం, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ పాల్గొన్నారు.



## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు.

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఓడ్నాల శ్రీనివాస్ ,ఉప్పుల కుమార్ ,తాత సాయి కిరణ్ యాదవ్ , ఓడ్నాల రాజేష్ తొట్ల రవి ,ఆషాడపు సురేష్, సాగర్ ,పురుషోత్తం ,రాజు ,హరీష్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన నేతాజీ

**- ఎంపీపీ నూనేటి సంపత్.**

సూర్య కాల్వ శ్రీరాంపూర్



బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. మంగళవారం సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి వేడుకలను మండలంలోని మంగపేట లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంపత్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన స్వాతంత్ర సమరయోధుడని, జయంతి తప్ప వర్ధంతి లేని అమరులు సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఆయన ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర మంగ సదానందం, పంచాయతీ కార్యదర్శి రాజేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

సూర్య, సెంటినరీ కాలనీ



అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో జివిఆర్ సేన ఆధ్వర్యంలో ముగ్గు ల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ లలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. అయోధ్య రామ మందిర కథనాన్ని తీసుకొని ముగ్గు వేసిన మహిళామణులు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి హాజరై మాట్లాడారు. కలవచర్ల గ్రామంలో మహిళల్లో ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి ముగ్గుల పోటీల్లో నిర్వహించడం చాలా సంతోషమని, ఈ పోటీల్లో గ్రామానికి చెందిన ముస్లిం యువతి ఎండి.అస్మా వేసిన ముగ్గు చాలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిం దన్నారు. ఆస్మా పాల్గొనడం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని ప్రత్యేకంగా అభినందించారు. ఈ యొక్క పోటీలను ఆర్గనైజ్ చేసిన డాక్టర్ శరణ్యమారుతి లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టే సందీప్, ఉప సర్పంచ్ వేము కనకయ్య,మాజీ ఉప సర్పంచ్ ముచ్చకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొలిపాక సారయ్య, జివిఆర్ సేన సభ్యులు మేకల మారుతి, మామిడి హరీష్, అంజి, కొయ్యడ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు సిఎంపిఎఫ్ చిట్టీలు పంపిణీ

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు సిఎంపిఎఫ్ చిట్టీలను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ అందచేశారు. ఈ సందర్భంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అనుక్షణం సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తం గా విధులు నిర్వహించి నిబద్ధతతో పని చేయాలని సూచించారు. భద్రతా పరంగా సంస్థ యొక్క ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతం జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం పేట శివారులో పులుల... కుక్కల...

**- జింక కళేబరాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు కుక్కలని తేల్చారు**
**- పొలాల్లో పులి అడుగుల ఆనవాళ్లు కనిపించాయన్న రైతులు**
**- భయాందోళనలో గ్రామీణ ప్రజలు పట్టించుకోని అటవీ శాఖ అధికారులు**

**సూర్య ముత్తారం**





ముత్తారం మండలం లక్కారం, శుక్రవారం పేట శివారులోని రైతుల పొలంలో రెండు చిరుతపులుల మూడు రోజుల క్రితం లక్కారంలో దుప్పిని చంపింది పులేనని గ్రామస్తులు రైతులు ఆరోపిస్తుంటే అటవీ శాఖ అధికారులు మాత్రం కాదు కుక్కలని అంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాత్రి రైతుల పొలాల్లో పులి అడుగుల అనవాల్లు కనిపించాయని రైతులు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెడుతున్నప్పటికీ అధికారులు పులులు కాదని కొట్టేస్తున్నారు. ఆదివారం నాడు చిరుతపులులు దుప్పిని వేటాడి చంపాయని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి దాన్ని కాల్చి బూడిద చేశారని, సోమవారం రోజున రెండు చిరుత పులులు ఒక రైతు పొలంలకు వచ్చి తిరిగినట్టు పొలంలో ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. అయినప్పటికీ అటవీ శాఖ అధికారులు పట్టించుకోవ డంలేదని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాల వద్దకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వచ్చి పెద్దపులుల, చిరుతపులుల అని గుర్తించాలని రైతులు, గ్రామస్తులు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు. జరగరానిది ఏదైనా జరిగిన తర్వాత స్పందిస్తారా.. ప్రజలకైనా, పులులకైనా ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం చేసిన మాజీ ఎమ్మెల్యే చాడ దంపతులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి.కాలనీ లోని మానసిక వికలాంగుల విద్యార్థులకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆయన సతీమణి చాడ సుగుణ దంపతులు అన్నదానం చేశారు. కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాల లో మంగళవారం చాడ వెంకటరెడ్డి తల్లిదండ్రులు కీ.శే. చాడ తిరుపతి రెడ్డి, లచవ్వ ల జ్ఞాపకార్థం అన్న దానం చేయడం జరిగింది,వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పుట్టుకతో మానసిక వైకల్యం వల్ల అనేక మంది బాధపడుతూ వారి తల్లిదండ్రులకు భారమవుతున్న పిల్లల సంరక్షణ కోసం కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల, హాస్టల్ నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు విద్యా నేర్పించడం,మాటలు నేర్పించడం,ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ లాంటివి నేర్పించడం జరుగుతుందని వాటితో పాటు పాఠశాలలో పిల్లలు పేపర్ ప్లేట్స్ తయారు చేస్తారని ఇలాంటి విద్యార్థులను మానవత్వంతో చూస్తూ పాలక ప్రభుత్వాలు వారిని ఆదుకోవాలని,దాతలు సహాయం చేయడం కోసం ముందుకు రావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ప్రతీ సంవత్సరం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చాడ వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్నదానం చేస్తారు. ఈ కార్యక్రమంలో చాడ వెంకటరెడ్డి సతీమణి సుగుణ,తమ్ముడు రాజిరెడ్డి,ట్రస్ట్ సభ్యులు స్వాతంత్ర్య సమరయోధులు బి.వెంకటయ్య,కొమురెల్లారెడ్డి, జనార్ధన్ రావు,జె.వి.రమణా రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,తెలంగాణ ఉద్యమ కారులు రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు పై ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం కరీంనగర్ కు చెందిన సాంస్కృతిక సారథి కళాకారులు దుర్గం మురళి గౌడ్ బృందం ఓటర్ అవగాహనపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలపై ప్రత్యేక గీతాలను ఆలపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారథి కళాకారులు కైరి తిరుపతి గౌడ్, దుర్గం మురళి గౌడ్, పొద్దుపొడుపు శంకర్, వొళ్ళాల వాణి, అర్చన, సంధ్యారాణి, రాధ, శ్రీకాంత్, సౌమ్య, ఉదయ, శ్రవణ్, లు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ ర్యాలీ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పూట వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల అంజిరెడ్డి, ఇనుకొండ అశోక్ రెడ్డి,అల్లాడి చంటి, గూడ కమలకర్, సాయి, అజయ్, కేతిరెడ్డి అశోక్ రెడ్డి, పర్శరం, అజయ్, శ్రీనివాస్,సాన సాయి బ్రహం, చెట్టి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ లో ఘనంగా నివాలులర్పించారు. నేతాజీ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన పోరాట వీరత్వాన్ని స్మరించుకున్నారు. గ్రామ ఉపసర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,దావు శ్రీనివాస్ రెడ్డి, పోలం అంజయ్య,ఎడ్ల భూంరెడ్డి,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కొమ్మెర వెంకట్ రెడ్డి, దూల్గుంటి శ్రీనివాస్ రెడ్డి, ఆవుల ఓదెలు,పబ్బ తిరుపతి, నీలం సతీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డికి ఘన సన్మానం

**సూర్య, వీణవంక**



బిజెపి జిల్లా అధ్యక్షులుగా రెండోసారి నియామకం అయినందున వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గంగాడి కృష్ణారెడ్డి కి మంగళవారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ లో కృష్ణారెడ్డి కార్యకర్తగా, పార్టీలో అసెంబ్లీ కన్వీనర్ గా, జిల్లా ఉపాధ్యక్షులుగా పలుమార్లు బాధ్యతలు నిర్వర్తించినందుకు రాష్ట్ర శాఖ గుర్తించి జిల్లా అధ్యక్షులుగా నియమించారని అన్నారు. వీరి నియామకం అయినప్పటి నుంచి జిల్లాలో పార్టీ బలోపేతం అయినందున వీరి సేవలకు గాను మళ్లీ రెండోసారి నియమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లు సదానందం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ వినోద్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, యువ మోర్చా కార్యదర్శి రాజు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, సర్పంచ్ విజయ శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జీలు గోవిందరెడ్డి, వీరస్వామి, వెంకటేష్, రాజు, బూత్ అధ్యక్షులు అనిల్, శీను, అశోక్, సంతోష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయోధ్య రామున్ని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా బిజెపి నేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, బీజేవైఎం నాయకులు ఈసంపల్లి మహేష్ అయోధ్యలోనీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని , మంగళవారం అయోధ్యరామున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య రామ మందిర ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఐదు శతాబ్దాల హిందూ ప్రజల చిరకాల స్వప్నం నెర వేరిన సందర్భం, కొలువుదీరిన అయోధ్య రామున్ని దర్శించుకున్న సందర్భం తమ జీవితంలో మరువలేని ఘట్టాలుగా మిగిలిపోతామన్నారు.







## పంట పొలాల పక్కనే డంపింగ్ యార్డ్

**- దుర్వాసనతో అనారోగ్యంతో పాలు అవుతున్న రైతులు**
**-తొలగించాలని రైతుల వేడుకోలు**

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని కనగర్తిలో నిర్మించిన డంపింగ్ యార్డ్ తో సమస్యలు ఏర్పడుతున్నాయని, షెడ్ ను తొలగించి మరోచోట ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. గ్రామంలోని కొత్తకుంట చెరువు వెనకాల గల సర్వేనెంబర్ 28లో డంపింగ్ యార్డ్ ను 2020లో నిర్మించారు. అయితే దీని పక్కనే రైతులకు చెందిన పశువుల పాకలు పంట పొలాలు ఉన్నాయి. ఈ డంపింగ్ యార్డు నిర్మాణం ప్రారంభం నుంచి రైతులు అభ్యంతరాన్ని వ్యక్తపరుస్తున్నారు. పొలాలకు వచ్చే రైతులకు దుర్వాసన వ్యాపిస్తుండడంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు పేర్కొంటున్నారు. చెత్తలో ఆహార వ్యర్థాలు ఉండడంతో కోతులు వస్తున్నాయి. అవి వచ్చిన సమయంలోఅటువైపు వెళ్తున్న రైతులపై దాడులకు పాల్పడుతున్నాయని వారి గోడు వెళ్లబోసుకుంటున్నారు. అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వంగపెల్లి పర్శరాములు, వంగపెల్లి నాగరాజు, భూపతి, మారుపాక రాజయ్య తదితరులు కోరుతున్నారు.

## దేవాలయాల అభివృద్ధిలో పాలుపంచుకోవడం ఆత్మసంతృప్తి

**- గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**



దేవాలయాల అభివృద్ధిలో పాలుపంచుకోవడం ఆత్మసంతృప్తికి మించిన తృప్తి మరొకటి ఉండదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రసిద్ధి చెందిన అతి పురాతనమైన దేవాలయం శివకేశవ ఆలయం లో నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో విషయాన్ని వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన రవీందర్ రెడ్డి శివ కేశవ ఆలయం ను మంగళవారం సందర్శించి మంచినీటి సౌకర్యం కోసం అయోధ్య రామ మందిరం శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట ను పురస్కరించుకొని బోరును వేపించి దానికి మోటారును సైతం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాల్లో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినప్పుడే ప్రజలు సౌకర్యం వంతంగా ఉంటుందన్నారు. శివ కేశవ ఆలయం కు ఎంతో ప్రాధాన్యత ఉందని అలాంటి ఆలయం కు సేవ చేసే భాగ్యం దక్కడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, కౌన్సిలర్ లు కొత్తూరి మహేష్, మహేష్ ని సంధ్యబిమల్లేశం, నలుమాచు జ్యోతిబిరామకృష్ణ, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, బత్తిని సంపత్,సింహాచలం జగన్మోహన్ స్వామి, వివేకానంద యూత్ క్లబ్ నాయకులు దండే శ్రీనివాస్, తెలు కుంట సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, తేజ తదితరులు పాల్గొన్నారు.

## గంగుల మల్లయ్య సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య సంవత్సరికం కార్యక్రమంలో కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొని గంగుల మల్లయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జక్కుల నాగరాజు యాదవ్, పాల్గొన్నారు.

## చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వాతంత్ర్య సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృరావు, జక్కుల నాగరాజు, చీటి రాజేందర్ రావు, పావని, విజేందర్ రెడ్డి, రమేష్, సాయి, వేంకటేష్, రఘు, ప్రశాంత్, కరుణాకర్, సందీప్, యాదగిరి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-పాఠశాల విద్యార్థులతో అదే రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి**

**-అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సిబ్బంది వివరాలు ప్రశంసా పత్రాలకు జనవరి 24 లోపు ప్రతిపాదించాలి**

**-గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలో గణతంత్ర దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ఎంపిడివో , తహశీల్దార్ లదేనని చెప్పారు. అన్ని విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవం రోజు జాతీయ పతాకం ఎగురవేసేలా, ర్యాలీ లు నిర్వహించేలా జిల్లా విద్యాధికారి తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవం రోజు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. జిల్లాలో కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో



గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య, కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ్ రెడ్డి కి సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాటు చేయాలని, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు పకడ్బందీగా చేపట్టాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం జిల్లాలోని విఐపిలందరికీ తప్పనిసరిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆహ్వానం పత్రిక అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ సంక్షిప్త సందేశాన్ని సిద్ధం చేయాలని డిపిఆర్ఓ మామిండ్ల దశరథం కు సూచించారు. జిల్లాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలని నిర్ణయించామని, ఇందుకు అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు జనవరి 24 లోగా కలెక్టరేట్ పరిపాలనాధికారికి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### 26 న కొత్త చెరువు బండ్ పార్క్ లో సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోనీ కొత్త చెరువు బండ్ పార్క్ లో ఈ నెల 26వ తేదీన సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థినీ, విద్యార్థులతో దేశభక్తి, జాతీయ సమైక్యత, సౌభ్రాతృత్వం ను పెంపొందించే నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని విద్యాధికారినీ కలెక్టర్ ఆదేశించారు. అక్కడే పోషకాహార ప్రాముఖ్యత, చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలియజేసేలా మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం ను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగయ్య, పంచాయితీ అధికారి రవీందర్, చేనేత, జౌళి శాఖ ఏడీ సాగర్, సిరిసిల్ల తహశీల్దార్ షరీఫ్ మోహినొద్దీన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకులు వేణు, తదితరులు పాల్గొన్నారు.






## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి,ఫ్యాక్స్ చైర్మన్

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవ పండుగను పురస్కరించుకొని ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెంపొందుతుందని నేతలు వెల్లడి,యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గెలుపోటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించిన నాయకులు.క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతకు మొదటి బహుమతి 7వేల రూపాయలు ట్రోఫీ,రన్నర్ అప్ గా నిలిచిన జట్టుకు 3000 రూపాయలు ట్రోఫీ అందజేస్తున్నట్లు పేర్కొన్న బండి దేవేందర్.ఈ సందర్భంగా కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచిన నాయకులు. మైదానంలో అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించిన బండి దేవేందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, ఉప సర్పంచ్ రవి,నాయకులు బాబు,కందుకూరి రామా గౌడ్,బల్లెపుసిద్దన్న,ఆత్మకూరి చంటి యాదవ్, జెల్ల ప్రభాకర్, బల్లెపు ప్రశాంత్,వంగపెల్లి శంకరయ్య,కర్రోల కిషన్, కుక్కల బాలయ్య, పుట్ట నరసయ్య, బల్లెపు ఐలయ్య, చెదల దేవయ్య,బొజ్జ రాజు, కతేర్ శంకర్, జంగాశేఖర్, జంగిటి ప్రభాకర్,కంకణాల మల్లయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్‌లో గల సుభాష్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్, బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.దేశ స్వాతంత్రం పోరాటం ద్వారానే సాధ్యమని ఆజాద్ హిందూ ఫౌజ్ ను స్థాపించి ఎంతోమంది యువకులతో సైన్యం ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. సుభాష్ చంద్రబోస్ కు నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి,వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్, దర్గం అరుణ లక్ష్మీనారా యణ, కౌన్సిలర్ చొప్పదండి లలిత,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, రాష్ట్ర నాయకుడు గూడూరు ప్రవీణ్,బైరి ప్రభాకర్, సెస్ డైరెక్టర్ దారుణం లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్ప దండి ప్రకాష్,మాజీ కౌన్సిలర్ ఏల్లే లక్ష్మీనారాయణ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, సంగీతం శ్రీనివాస్,ఆకునూరి బాలరాజు, సామల దేవదాసు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ లో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద చంద్రబోస్ 127 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,పార్ల మెంట్ కో కన్వీనర్ ఆడేపు రవీందర్,పట్టణ ఉపా ధ్యక్షులు ఊరకొండ రాజు,శ్రీహరి,గాజుల సదానం దం,పంపరి అర్జున్,గాజుల వేణు,గుడ్ల విష్ణు,అంకా రపు రాజు,కోడం ఆనంద్ బాబు,రచ్చ రాహుల్, మహేశుని అనిల్, సురేష్, సంతోష్ పాల్గొన్నారు.

## తెలంగాణ రచయితల ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రచయితల వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 26 జనవరి 2024 రోజున స్థానిక జిల్లా గ్రంథాలయ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆత్మీయ అతిథులుగా ప్రముఖ రాజకీయ నాయ కులు కేకే మహేందర్ రెడ్డి,ప్రముఖ కవి,రచయిత జూకంటి జగన్నాథం,ముఖ్య అతిథి గా జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి,జిల్లా పౌర సంబం ధాల అధికారి డిపిఆర్ఓ మామిళ్ల దశరథం హాజ రుకానున్నారు.ఈ కార్యక్రమానికి యువకులు, మేధావులు,కవులు, కళాకారులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయలని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆడేపు లక్ష్మణ్,జిల్లా అధ్యక్షులు వెంగలి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరగోని చైతన్య,ఆర్గనైజిం గ్ సెక్రటరీ పాకాల శంకర్ గౌడ్,జిల్లా కార్యవర్గ స భ్యులు కోరారు.

## ప్రభుత్వ శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య వేములవాడ**



పునరావాస కాలనీలలో నిరుద్యోగ యువత ప్రభుత్వం అందించే శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో నక్క శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాబార్డ్ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మంగళవారం వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ, కొడుముంజ ఆర్ అండ్ ఆర్ గ్రామా ల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిరుద్యోగ యువతీ యువకులకు వారు ఎంపిక చేసుకున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ నాబార్డ్ సౌజన్యంతో మహిళా సభ్యులకు, యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, లైవ్లీహుడ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద ఎంపిక చేసుకున్న అంశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ ఎచ్ జీ మహిళా సభ్యులకు 15 రోజుల శిక్షణ కార్యక్రమాలలో మధ్యాహ్నం భోజన సదుపాయం తో పాటు స్టైఫండ్ కూడా అందించనున్నట్లు తెలిపారు.

## అంగ్లేయులకు ఎదురొడ్డి నిలిచిన దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్

**సూర్య జగిత్యాల టౌన్**



సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్య%శీ% సాధ్యమని నమ్మి ఆంగ్లేయులకు ఎదురొడ్డి నిలిచి దేశ భక్తిని చాటుకున్న గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ,బతికేపల్లి సర్పంచు తాటిపర్తి శోభారాణి లు అన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలను జగిత్యాల, కరీంనగర్ జిల్లాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి, శోభారాణి లు మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించారని కొనియాడారు. భారతదేశాన్ని ఆంగ్లేయుల పాలన నుండి విముక్తి కలిగించి, దేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రజలను, ముఖ్యంగా యువతను చైతన్యపరిచడాని పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ వంటి దేశభక్తుడి ఆశయాలకోసం యువత ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో గోపాల్రావుపేట్ సర్పంచ్ , కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకకు కళ్లెం వేస్తా

**సూర్య ముస్తాబాద్**



అర్ధరాత్రులు మానేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక మాఫియాపై ఓ కన్నేసిన ఎస్సై అర్ధరాత్రి సమయంలో పక్క,జిల్లాలకు తరలిస్తున్న మొత్తము ఏడు ట్రాక్టర్లను 2 పికప్ లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.మండలములో ఇకపై ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాజన్న సేవలో ఎమ్మెల్సీ దండే విఠల్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మంగళవారం ఎమ్మెల్సీ సభ్యుడు దండే విఠల్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలో పూజల అనంతరం కోడె మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలుపెంచేందుకు కృషి చేయాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి - సిరిసిల్లలోని సుందరయ్య నగర్ - అర్బన్ పీహెచ్ సీ తనిఖీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రం సుందరయ్యనగర్ లోని ప్రభుత్వ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి సుమన్ మోహనరావుతో కలిసి మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖా నలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అనంతరం పీహెచ్ సీ వైద్య అధికారి ప్రియాంక, ఏఎన్ఎం లతో సమావేశమయ్యారు. డెంగీ, చికెన్ గున్యా, మలేరియా జ్వరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు కలెక్టర్ సేకరించారు. 'మిషన్ 80' లో భాగంగా ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు, సిబ్బంది ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు. అందిస్తున్న సేవల పై ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ పరిధిలో గత నెలలో మొత్తం 29 ప్రసవాలు అయ్యాయని వైద్య అధికారి ప్రియాంక తెలిపారు. ప్రభుత్వ



దవాఖానలో 23, ప్రైవేట్ హాస్పిటల్ లలో 6 ప్రసవాలు అయ్యాయని ఆమె వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓలు శ్రీరాములు, రజిత, ఆర్బీ ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నయిమా తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టుకు పోటెత్తిన భక్తులు...

**సూర్య మల్యాల**

కొండగట్టు అంజన్న ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుండి స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్ లో బారులు తీరారు సమ్మక్క సారక్క జాతరకు వెళ్లే భక్తులు ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని కొండగట్టు ఆంజనేయస్వామి ని దర్శించుకోవడం ఆనవాయితీ. మంగళవారం సుమారు 40 వేల మంది పైగా భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కొండపైన గల వై జంక్షన్ భక్తులతో నిండిపోయింది దీంతో భక్తులు ఇబ్బంది పడ్డారు .అధిక సంఖ్యలో గుమ్మి గూడిన భక్తులనుపోలీసులు యంత్రాంగం క్రమబద్ధీకరించారు.

# ఉయ్యాలో... ఉయ్యాల.....

**సూర్య ఫోటోగ్రాఫర్ పెద్దపల్లి**



పక్షుల కిలకిల రావాలు వినడం ఎవరికైనా ఆనందాన్ని కలిగిస్తుంది. అయితే విద్యుత్ తీగలపై పక్షులన్నీ వాలి ఉయ్యాల ఊగుతున్నట్లుగా రావాలు తీస్తున్న ఈ దృశ్యం కనువిందు చేసింది. రైతుల పొలాల్లో సంచరిస్తూ పంట పొలాల్లో ఉన్న చిన్న చిన్న పురుగులను తింటూ పంటలను కాపాడుతూ రైతులకు మేలు చేస్తున్నాయి పక్షులు... చుట్టూ పచ్చదనం కరెంటు తీగలపై వాలి కిలకిల రావాలు తీస్తున్న పక్షులను పలువురు తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.. నిట్టూరు గ్రామ శివారులోని పంట పొలాల్లో మంగళవారం కనిపించింది ఈ దృశ్యం.


# అక్కడ కొరత... ఇక్కడ వృథా....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ పథకంలో తాగునీటి వృధాను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు. పెద్దపల్లి పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ వల్ల తాగునీరు వృధాగా పోతుంది. ఇదిలా ఉంటే పట్టణంలోని 9వ వార్డు చీకురాయి రోడ్డులో తాగునీరు రాకపోవడంతో మహిళలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైపులైను వేసినప్పటినుండి ఇప్పటివరకు నీరు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా లీకేజీలను గుర్తించి తాగునీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







# మేయర్ పై అవిశ్వాసానికి కాస్త బ్రేక్!

**- బీఆర్ఎస్ ను వీడి, బిజెపిలో చేరనున్న 28 మంది కార్పొరేటర్లు..?**

**- ఆ కార్పొరేటర్లను తమ వైపు తిప్పుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం - రామగుండం నియోజకవర్గంలో పుంజుకోనున్న బిజెపి**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధపడుతుండగా, ఆ ప్రక్రియకు తాత్కాలిక బ్రేక్ పడినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం దాదాపు 28 మంది కార్పొరేటర్లు క్యాంపుకు వెళ్లేందుకు సిద్ధపడగా, ఈనెల 27న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం నియోజకవర్గానికి సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం వరకు కార్పొరేటర్లు వేచి చూడాలని అనంతరం వారు ఎటువంటి నిర్ణయం తీసుకున్న పర్వాలేదంటూ సంకేతాలు ఇవ్వడంతో అవిశ్వాసానికి సంబంధించిన లేఖను కలెక్టర్ కు ఇచ్చేందుకు తాత్కాలిక బ్రేక్ పడినట్లు అయింది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మరి కొంతమంది కార్పొరేటర్లు గురువారం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లేందుకు సిద్ధపడుతుండడంతో, శనివారం తర్వాత ముకుమ్మడిగా 28 మంది కార్పొరేటర్లు క్యాంపుకు తరలి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. క్యాంపుకు వెళ్లే సమయంలో ఆ కార్పొరేటర్లు అవిశ్వాసానికి




సంబంధించిన లేఖను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నారు. అవసరమైతే మేయర్ పై అవిశ్వాసం నెగ్గించుకునేందుకు బీఆర్ ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు అందరూ బిజెపి పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇంత జరుగుతున్న రామగుండం ఎమ్మెల్యేగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ లను కాంగ్రెస్ వైపు తిప్పుకునే ఆలోచన చేయకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేయర్ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో టచ్ లో ఉన్నాడనే ప్రచారం స్థానికంగా జరుగుతుండడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లను తమ వైపు తిప్పుకునే ఆలోచన చేయడం లేదా అనే అను మానాలు సైతం లేకపోలేదు. ఒక్కసారిగా 28 మంది కార్పొరేటర్లు బిజెపిలో చేరితే ఆ పార్టీ రామగుండం నియోజకవర్గంలో పుంజుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే బిజెపి పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ మాత్రం తమకు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారనే ఓ గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు పలువు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డు తొలగింపును ఖండిస్తున్నాం

**- నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పేరును చూస్తే వణుకు పుట్టి పేరును తొలగించినారని ,కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డు తొలగింపును ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ అన్నారు. కరీంనగర్ లో మీకోసం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ భవనం పై బోర్డు తొలగింపును ఖండిస్తున్నామని, వెంటనే బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఘనత బిఆర్ఎస్ పార్టీ... మాజీ సిఎం కెసిఆర్ ది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలని అన్నారు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం తప్పా అని ప్రశ్నించారు. డిసెంబర్ 9వ తేదీ లోగా రైతు రుణమాఫీ చేస్తామని సిఎంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైంది...రైతు బంధు 15 వేలు వేస్తామని చెప్పారు... ఎందుకు ఇవ్వడం లేదు..200 వందల యూనిట్ల లోపు ఉచిత కరెంట్ హామీ ఎప్పుడు అమలు చేస్తారు అని ప్రశ్నించారు. హామీలను అమలు చేయాలని అడిగిన బిఆర్ఎస్ నాయకుల పై కక్షసాధింపు ధోరణి మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయికృష్ణ ,మైనార్టీ నగర అధ్యక్షులు షౌకత్ అలీ, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరే రవి, 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ ,29వ డివిజన్ అధ్యక్షులు జల్లోజు శ్రీనివాస్, ఓడ్నాల రాజు, సత్తినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సింగరేణిలో మరింత పకడ్బందీగా మెడికల్ బోర్డు ప్రక్రియ

- మోసగాళ్ల ఆట కట్టించేందుకు రంగంలోకి అవినీతి నిరోధక శాఖ
- చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం విజ్ఞప్తి మేరకు ఏసీబీ ప్రత్యేక నిఘా
- అక్రమాలు చేసే ఉద్యోగులను డిస్మిస్ చేస్తామని సీఎండీ హెచ్చరిక
- మోసగాళ్ల పై క్రిమినల్ కేసులకు వెనుకాడబోమని స్పష్టీకరణ
- ఏసీబీ ఉన్నతాధికారులతో సిఅండ్ఎండి నేనావత్ బలరాం సమీక్ష



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను వైద్య పరంగా పరీక్షించి ఇన్వాలిడేషన్ చేసే మెడికల్ బోర్డు ప్రక్రియను మరింత కట్టుదిట్టంగా, మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం కీలక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కార్మికులను మాయమాటలతో మోసగిస్తున్న వారి ఆట కట్టించేందుకు అవినీతి నిరోధక శాఖ సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇటీవలనే ఏసీబీ డీజీపీ సి.వి.ఆనంద్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మెడికల్ బోర్డు పై ఏసీబీ కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ డీజీపీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ రమేష్ నేతృత్వంలో అధికారుల బృందం సోమవారం సాయంత్రం సీఎండీ ఎన్.బలరాం ను కొత్తగూడెంలో కలిసింది. ఈ సందర్భంగా మెడికల్ బోర్డు ప్రక్రియపై ఏసీబీ అధికారులు, సింగరేణి అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. మెడికల్ బోర్డు విషయంలో పైరవీలు చేయిస్తామని డబ్బు తీసుకున్న కొందరు ఉద్యోగు లను ఇప్పటికే డిస్మిస్ చేసిన విషయాన్ని ఏసీబీ అధికారులకు వివరించారు. అలాగే ఇతరులు ఎవరైనా సరే కార్మికుల నుంచి డబ్బు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సంస్థ విజిలెన్స్ విభాగం కూడా మెడికల్ బోర్డుపై నిఘా పెడుతోందని చెప్పారు. అయితే మరింత పటిష్టమైన నిఘా ఉండాలన్న ఉద్దేశంతో ఏసీబీ సహకారాన్ని కోరుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీబీ ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. సంస్థలో అనుమానాస్పదంగా ఉన్న ఉద్యోగుల కదలికలపై ఇకపై ప్రత్యేక నిఘా పెడతామని తెలిపారు. కార్మికులను అన్ ఫిట్ చేయి స్తామని ఎవరైనా డబ్బులు అడిగితే అలాంటి వారి సమాచారాన్ని ఏసీబీ దృష్టికి తీసుకురావాలని కోరారు. పార దర్శకంగా సింగ ౕరేణి మెడికల్ బోర్డు ప్రక్రియ జరగాలనే యాజ మాన్యం ఆలో చన ను సాకారం చేసేందుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రానికి చెందిన రైతు బంధు అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి తండ్రి అల్లూరి నర్సింహ రెడ్డి (80) అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మృతి ని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డితదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి ఆశీర్వాదముతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని రాయపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పెద్దపెల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణారావు భారీ మెజారిటీతో విజయం సాధిస్తే గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకున్నారు.కాగా పెద్దపెల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణారావు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే విజయ రామారావుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి మొక్కు చెల్లించుకున్నాడు.ఎమ్మెల్యే విజయ రమణారావును గ్రామస్తులు, మహిళలు శాలువలతో సన్మానించారు.

## వీణవంక పోలీస్ స్టేషన్ లో పలు కేసులు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో అపరాధ లావణ్య(22) తండ్రి రాజయ్య ఇంట్లో నుండి బయటికి వెళ్లి ఇంత వరకు తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయంపై అన్న అపరాధ శ్రీధర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు.

– వీణవంక మండలం బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన చిన్నాల గట్టయ్య, శ్రీను, రాజు, సమ్మవ్వ లు ఈనెల 20 న చిన్నాల తిరుపతి భూమిలోకి మధ్యాహ్నం 2 గంటలకు అక్రమంగా ప్రవేశించి కరెంట్ వైరు కట్ చేసి, ఫీజులు, స్టాటర్లు పాడు చేశారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు.



## నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఆగయ్య

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, వార్డ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. రూర్బన్, ఎస్డిఎఫ్ 21 లక్ష రూపాయలతో నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెకారి రాము, గుండెకారి సరోజన, మీసాల శంకర్, ఆరెపల్లి స్వరూప, తొర్నే సంజీవరావు, సూరం రవీందర్, శనిగరపు స్రవంతి, ఆలయ చైర్మన్ గొండె శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామ శివారులో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం బైకును ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల మండలం రగుడు గ్రామానికి చెందిన కాసర్ల కార్తీక్ రాత్రి బైకుపై బావూపేటకు వెళుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందగా స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొగా మృతుని అన్న కాసర్ల శేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకుడు


**సూర్య, వీణవంక**

హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ ప్రశాంత్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ ఎంకే. లక్ష్మి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం మాట్లాడుతూ దేశానికి సేవ చేయడానికి ఇండియన్ కాంగ్రెస్ లో చేరాడని, బోస్ తన ప్రభావంతో గాంధీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గంగిశెట్టి జగదీశ్వర్, తిరునగరి రమేష్, ఇల్లందుల నాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు తాటిపల్లి రాజన్న, సత్యనారాయణ, బీట్ ఆఫీసర్ మధు, బుడిగ రమేష్, మాతంగి జ్యోతి, కట్టా అరుణ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో భారీ చేరికలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రఘుపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట దాదాపు 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘుపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల శ్యాం సుందర్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, ఎంపీటీసీ జీడి దేవేందర్ రెడ్డి, సంది సురేందర్ రెడ్డి, జీడి తిరుపతి, సాహెబ్ హుస్సేన్ పంజాల సతీష్ తదితరులు ఉన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీలో వల్భాపూర్ ఉప సర్పంచ్ కాసాని కవిత శ్రీనివాస్, సదాశివరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోరెడ్డి తిరుపతిరెడ్డి, క్యాప్ శ్రీనివాస్, మారుముల్ల మల్లయ్య, నామని సంపత్, తాళ్లపల్లి సమ్మయ్య, మారుముల్ల కిరణ్, అందే కుమార్, జీడి తిరుపతి, పల్లె స్వామి, బావు రాకేష్, బావు ఐలయ్య, చందా శ్రీను, గట్టయ్య, అజయ్, బుర్ర రామకృష్ణ గౌడ్ తదితరులు చేరారు.

## నేతాజీకి ఘన నివాళి

**సూర్య పెద్దపల్లి**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపసు) పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. పెద్దపల్లిలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస్ రావు, రాష్ట్ర బాధ్యులు ఎలగం కనుకయ్య, జిల్లా మహిళా ప్రముఖ్ సుమిత్ర, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సతీష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఉమాపతి రెడ్డి, దిలీప్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బోజనపల్లి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలసంకుల అనిల్ ప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దపల్లి మండలశాఖ బాధ్యులు ముని కుమార్, రజిత, స్రవంతి, జిల్లా సంఘటనా కార్యదర్శి చంద్రశేఖర్, మనోహర్, స్రవంతి, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య, చొప్పదండి**



కాంగ్రెస్ నాయకులు మచ్చ రమేష్ తన కూతురు మనీషా పుట్టినరోజు సందర్భంగా ఓ నిరుపేద కుటుంబానికి చేయూత అందించారు.ఆర్నకొండ కు చెందిన నరిగే విజయ్ ఇటీవల మరణించగా వారి కూతురు రాజేశ్వరి అనాథ గా అయింది. వారిది పేద కుటుంబం కావడం తో మచ్చ రమేష్ నెలకు సరిపడా నిత్యవసర వస్తువులతో పాటు మూడు వేల రూపాయల నగదు అందించి బాసటగా నిలిచారు. తండ్రి చనిపోయి ఇల్లు లేక గుడిసె లో నివసిస్తున్న నరిగే రాజేశ్వరి చూసి చలించి సహాయం చేయడం జరిగిందన్నారు.అలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆమెకు సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పూసల మహేష్, మొదుంపెల్లి కృష్ణ, గాతం నారాయణ, బాసం కొండయ్య, చిలుముల సురేష్, కనుకుట్ల అనిత తదితరులు పాల్గొన్నారు.